


# షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు

నాగాయలంక, మార్చి 12 : మండలకేంద్రమైన నాగాయలంకలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా బాబావారికి అభిషేకం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు పెద్దాడ శ్రీనివాస్ శాస్త్రి అర్చకత్వంలో బాబావారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బాబావారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దాతల సహకారంతో వృద్ధులకు, వికలాంగులకు, యాచకులకు వందలాది మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వర్రే సుమన్ పర్యవేక్షణలో బాబా భక్త బృందం పాల్గొని సేవలు అందించారు.





# విద్యార్థులకు నాణ్యమైన ఆహారమందించాలి

## ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయాలి
## వసతి గృహాల్లో ఉండే పిల్లల పట్ల వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలి
## అంగన్‌వాడీలు.. స్కూల్స్..హాస్టల్స్ సందర్శనలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి

కైకలూరు/మండవల్లి, మార్చి 12 : విద్యార్ధులకు నాణ్యమైన ఆహారమందించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయాలని, వసతి గృహాల్లో ఉండే పిల్లల పట్ల వ్యక్తిగత బాధ్యతతోవ్య వహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాలదే వి సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో గంజిమాల దేవి పర్యటించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మండవల్లి మండలంలోని చింతపాడు హైస్కూలు, కొవ్వాడలంక అంగన్‌వాడీసెంటర్, కైకలూరులో ఓరియంటల్ హైస్కూలు, బాలిక హైస్కూలు, బీసీ బాలికలు, బాలురు హాస్టల్స్, శీతనపల్లి పిహెచ్‌సిలను సందర్శించారు. పర్యటనలో భాగంగా పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లలకు పోషక విలువలు కలిగిన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని శుభ్రంగా. రుచికరంగా వండి అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహాల్లో ఉండే పిల్లల పట్లవ్య క్తిగత బాధ్యతతో వ్యవహరించి వారికి నాణ్యమైన ఆహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు, వసతి గృహాల్లో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో వంట చేసే వారు కూడా బాధ్యత వహించాలని, మండల విద్యా అధికారి కూడా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయడంపై బాధ్యత వహించాలని స్పష్టం చేశారు రెండు రోజులపాటు ఏలూరు జిల్లా పరిధిలో పర్యటిస్తానని, మొదటి రోజు ఏలూరు రూరల్, కైకలూరుల్లో పర్యటించినట్టు తెలిపారు. అంగన్‌వాడీలు.. ప్రభుత్వ స్కూల్స్.. హాస్టల్స్ ఉంటున్న విద్యార్థులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు



ఖర్చుచేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు విద్యార్థులకు అందుతున్నాయా..? లేదా..? వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా..?లేదా..? అలాగే, అంగన్‌వాడీల్లో చిన్నారులకు, బాలితంతలకు, గర్భిణీలకు పాలు, గుడ్లు తదితరులు సక్రమంగా అందిస్తున్నారా..? లేదా..? అని పరిశీలన చేశానని, తాను పరిశీలించినంత వరకు ఎక్కడా ఎటువంటి లోపం లేదని గుర్తించామన్నారు. తన సందర్శనలో అంగన్‌వాడీల్లో కోడిగుడ్డు సైజు చిన్నగా ఉన్నట్టు గుర్తించానని, వెంటనే సంబంధిత ఏజెన్సీతో మాట్లాడానన్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం క్షేత్రస్థాయిలో ఏవిధంగా ఉందో పరిశీలించేందుకు వచ్చామన్నారు. అలాగే, రేషన్ దుకాణాల్లో కూడా రేషన్ పంపిణీ తీరును కూడా పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రతాపరెడ్డి, ఎండిఎం ఏడి వెంకటప్పయ్య, కోఆర్డినేటర్ గౌస్ మొహిద్దిన్, కైకలూరు మండల విద్యాశాఖ అధికారి-1 దొడ్డా రామారావు, విద్యాశాఖ అధికారి-2 వై శ్రీనివాస్, పలువురు పోలీసు, రెవెన్యూ, విద్యా, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు

# మాజీ కేంద్రమంత్రి 'కావూరి'కి ఎమ్మెల్యే డా. కామినేని నివాళులు

హైదరాబాద్, మార్చి 12 : మాజీ కేంద్ర మంత్రి, మచిలీపట్నం, ఏలూరు పార్లమెంటు లోక్‌సభ సభ్యుడు కావూరి సాంబశివరావుకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీచైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ నివాళులు అర్పించారు. గురువారం ఉదయంపై దరాబాదులోని కావూరి స్వగృహంలో సాంబశివరావుపారి ధవదేహాన్ని ఎమ్మెల్యే డా.కామినేని సందర్శించి శ్రద్ధాంజలిఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావూరి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతితెలిపారు. కావూరితో తమ కుటుంబానికి సుదీర్ఘ కాలంగా ఉన్నఅనుబంధం స్మరించుకున్నారు. కావూరు లాంటి మంచినాయకుడుని కోల్పోవటం చాలా బాధాకరమన్నారు. మచిలీపట్నంపార్లమెంట్ నుంచి 3 సార్లు, ఏలూరు పార్లమెంట్ నుంచి 2 సార్లు



ఎంపీగా ఎన్నికై అనేక సేవలు అందించారన్నారు.

# జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలి : మోటేపల్లి

కైకలూరు, మార్చి 12 : కైకలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు మోటేపల్లి ఆంజనేయ ప్రసాద్ (హనుమాన్) పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, సమాజంలో మార్పు, పారదర్శక రాజకీయాల కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజల కోసం నిజాయితీతో పనిచేసే రాజకీయ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ ఆశయాలను బలపరచేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. సమాజంలో ఉన్న అన్యాయాలపై పోరాడటానికి, ప్రజల హక్కులను




కాపాడటానికి జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం ప్రతి జనసైనికుడు ఉద్యమి సభ్యత్వం తీసుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. యువత రాజకీయాల్లో భాగస్వామ్యం అయితేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా, మీ మండలం లేదా గ్రామంలో జనసేన పార్టీ సాధిక్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకుని పవన్ ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తొలుత ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం మార్చి 10వ తేదీతో ముగియాల్సి ఉండగా, పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు మార్చి 17వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

# హెచ్‌పివి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలి : అండ్రాజు



కలిదిండి, మార్చి 12 : గర్భాశయ క్యాన్సర్ నివారించడానికి 15 సం.లోపు బాల బాలికలకు HPV వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మూలలంక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద డాక్టర్ షేక్ నస్రీన్, ఆరోగ్య సిబ్బందితో కలిసి హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సాలంతో రాష్ట్రములో 3.45 లక్షల మంది బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఇస్తున్నారని తెలిపారు నాలుగువేల రూపాయలు ఖరీదు గల ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మూడు నెలలపాటు వేస్తారని, దీనిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు డాక్టర్ షేక్ నస్రీన్ మాట్లాడుతూ హెచ్‌పివి వ్యాక్సిన్ వేసుకుంటే ఎటువంటి దుష్ప్రభావం ఉండదని బాలికలు తల్లిదండ్రులు అందరూ బాధ్యత తీసుకొని ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. అలాగే వ్యాధులు పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఎవరికైనా ఎటువంటి ఆరోగ్య సమస్య ఉన్నా ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చి ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు బండి లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ఇంగిలిపాకలంక హైస్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు



మండవల్లి, మార్చి 12 : మండలంలోని ఇంగిలిపాకలంక హైస్కూల్‌నందు గురువారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు గాయత్రి, సోషల్ ఉపాధ్యాయురాలు స్రవంతి,సెకండరీ గ్రేడ్‌టీచర్ అశ్విని, పిడి టీచర్ శశిరేణుకలతో పాటు మధ్యాహ్నభోజన సిబ్బంది కుమారి పాఠశాల ఆయా భాస్కరమ్మను పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.





# కార్యకర్తలకు అండగా ఉంటాం

## గ్రామగ్రామాన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు, మార్చి 12 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, గ్రామగ్రామాన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీశ్రేణులకు ఏలూరు జిల్లా వైకాపా అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పిలుపునిచ్చారు. మహానేత ఆశయ సాధనే లక్ష్యంగా, విలువలు విశ్వసనీయతల పునాదులపై ప్రజలకు ఇచ్చిన మాటకోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యని 15 వసంతాలు ముగించుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భంలో కష్ట సుఖాల్లో పార్టీకి అండగా నిలిచిన ప్రజలకు,పార్టీ తో కలిసి నడిచిన నాయకులకు, పార్టీ వెన్నంటి ఉన్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు డీఎన్నార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కైకలూరులోని సంత మార్కెట్‌లో గల దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత ప్రభుత్వ పాలనాతీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్యకర్తలంతా ధైర్యంగా ముందుకు సాగాలని, రానున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,రాష్ట్ర అనుబంధం కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు ఆర్గనైజేషన్ సెక్రటరీలు, నియోజకవర్గ అనుబంధ విభాగ అధ్యక్షులు,ఎంపీపీలు,మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు వైస్ చైర్మన్లు,మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు, మండల కో ఆప్షన్ సభ్యులు,సర్పంచులు,ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు,కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# సీతారాముడికి డీఎన్నార్ ప్రత్యేక పూజలు



కలిదిండి, మార్చి 12 : సీతారాముడి ఆశీస్సులు ప్రజలందరికీ మెండుగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరికీ సీతారాములు సుఖశాంతులు ప్రసాదించాలని ఏలూరు జిల్లా వైకాపా అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆకాంక్షించారు. మండలంలోని పడమటిపాలెంలో గురువారం శ్రీ సీతారామాలయం ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ ఉపాధ్యక్షులు వడుపు రామారావు, పేటేటి వివేకానంద, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు పాము రవికుమార్, చిట్టూరి బుజ్జి, మారుబోయిన విష్ణు, పోతురాజు లక్ష్మణ, చిట్టూరి బాలకృష్ణ, సూధాబత్తుల నరసింహా, పెమ్మ బాలయ్య, పేరం దుర్గారావు, కిట్టు సుబ్బారాయుడు, పోలుకొండ వెంకన్న, పెమ్మ ఏసుబాబు, పాము బాలయ్య, పాము సత్యనారాయణ, పాము రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటుచేస్తున్నాం

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి




ఏలూరు, మార్చి 12 : ఏలూరు జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెద్దఎత్తున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడుకు తెలియజేసారు. రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజు గురువారం ఏలూరు జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వితెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో భాగంగా సెర్ప్ సహాయంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా పోలవరం నియోజకవర్గంలోని పాపికొండల గిరిజన ప్రాంతాలలో పేద గిరిజనులకు ఇళ్ళు మంజూరయ్యాయని, అభయారణ్య పరిధి అని అటవీ శాఖ వారు ఇళ్ల నిర్మాణానికి, కనీసం త్రాగునీరు అందించేందుకు కూడా అనుమతి మంజూరు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.ఏలూరు జిల్లాలో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున పరిశ్రమలకు ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోకో సిటీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే పిపిపి విధానంలో భూసేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హై వే ల ఏర్పాటులో భాగంగా నెంబర్ 16 జాతీయ రహదారికి సమాంతరంగా ఖరగ్ పూర్ నుండి అమరావతి వరకు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ డిజైన్ ను ముందుగా పరిశీలించి, ఆ ప్రాంతాలలో పారిశ్రామికవాడలు ఏర్పాటుకు ముందుగానే భూ సేకరణకు భూములను గుర్తించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో ఇళ్ళు నిర్మాణాలకు, రోడ్లు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అటవీ శాఖ, జిల్లా యంత్రాంగం కలిసి చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు.

# అన్నదాతల సంక్షేమానికి కిసాన్ మోర్చా కృషి : కీర్తి

ఏలూరు, మార్చి 12 : అన్నదాతల సంక్షేమానికి కిసాన్ మోర్చా కృషిచేస్తోందని కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ పేర్కొన్నారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి పిలుపుమేరకు ప్రతి గ్రామంలో ఐదుగురితో కూడిన గ్రామ కమిటీలు నిర్మాణం చేసే భాగంగా కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఏలూరు వెస్ట్ మండలం 25, 26 వార్డుల్లో పటించారు.ఏలూరు వెస్ట్ మండల అధ్యక్షుడు బత్తిన గణేష్ ఆధ్వర్యంలో 25, 26 వార్డుల అధ్యక్షులుగా వాసా శ్రీనివాసరావు, రెడ్డి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీకృష్ణదేవరాయలు, ఓబీసీ మోర్చ ఏలూరు వెస్ట్ మండల అధ్యక్షుడు వెదురుపాక హనుమంతరావు,



బిజెవైఎం వెస్ట్ మండల అస్యక్షులు బళ్ల స్వామి పవన్ కుమార్ వర్మ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహమ్మదీయులందరికీ అల్లా ఆశీస్సులు ఉండాలి : గురజాడ





కైకలూరు, మార్చి 12 : రంజాన్ మాసం సందర్భంగా మహమ్మదీయులందరికీ పరిపూర్ణంగా లభించాలని పలువురు న్యాయవాదులు ఆకాంక్షించారు. రంజాన్ మాసం సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎండి రజినిస్సా నమాజ్ చదివి న్యాయవాదులకు సేమియా పంపిణీ చేశారు. పలువు న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కార్యాలయంలో కులమతాలకు అతీతంగా అన్ని వేడుకలు నెరవేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు గొర్తి ప్రభాకర్ దీక్షితులు, వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, తెలగంశెట్టి శ్రీనివాసరావు, ఏజీపీ పి పవన్ కాంత్ బి.ఇందిర, ఎండి. ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

